www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 7 నవంబర్ 2023

5

తిరుపతి

న్యూస్‌క్లిక్ ఎఫ్‌ఐఆర్ కాపీలు దగ్ధం అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక, రైతుసంఘాల నేతలు

ప్రైవేట్‌లో డెంగీ పేరుతో చికిత్స

లక్షల్లో జ్వర పీడితులకు బిల్లు

పట్టించుకోని 'జగనన్న ఆరోగ్య సురక్ష'

మురికికూపంగా పారిశుధ్యం

పారిశుధ్య లోపం

పల్లెల్లో జ్వరం

ప్రజాశక్తి - బాలాయపల్లి

పల్లెల్లో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. బాలాయపల్లి మండలంలోని మన్నూరు మిట్ట గ్రామస్థులను విష జ్వరాలు దడ పుట్టిస్తున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జబ్బున పడుతున్నారు. దీంతో ప్రవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా జ్వరాలతోనే జనం కనిపిస్తున్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష పథకం' కారణంగా వైద్యాధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇక గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో విష జ్వరా లు ప్రబలుతున్నాయని బాధితులు వాపోతున్నా రు. మన్నూరు మిట్ట గ్రామానికి చెందిన ఒప్పతొట్టి చిరంజీవి కుటుంబంలో ఆరుగురు ఉంటే చిన్న పెద్ద తేడా లేకుండా వరసపెట్టి జ్వరాలు వచ్చాయి. ప్రవేట్ వైద్యశాలకు వెళ్లడంతో కణాలు తక్కువగా ఉన్నాయని చెప్పడంతో డెంగ్యూ జ్వరం వచ్చిందని భయపడి సుమారు లక్ష రూపాయలు ఆస్పత్రికి చెల్లించాల్సి వచ్చింది.

మన్నూరు మిట్ట గ్రామంలో రెండు వారాలుగా జ్వరాలు అదుపు కాకపోవడంతో స్థానికులు భయందోళనకు గురవుతున్నారు. గత నెల నుంచి జ్వరాలు భారిన పడుతున్నా వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ఈ గ్రామంలో దాదాపు 200 మంది జీవనం గడుపుతున్నారు. దాదాపు 30 మందికి పైగా విషజ్వరాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇక గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టిన దాఖలాలు లేవు. పారిశుద్ధ్యం లోపించి రాత్రయితే దోమల బెడద అధికంగా ఉంటుంది.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటమే విషజ్వ రాలు ప్రబలేందుకు కారణమవుతోంది. ఈగ్రామంలో 70 నివాసగహేలు ఉన్నాయి. 200 మంది నివశిస్తున్నారు. వర్షపు నీరు నిలిచి ఆ నీరు మురిగి దుర్గందమైన వాసన. ఇక మురుగు కాలువ వ్యవస్థ లేదు. దీంతో ఇళ్ల ముందే మురుగు నీరు నిలిచి అస్తవ్యస్తంగా ఉంది. ఇక ఇళ్ల చుట్టు ముళ్ళ కంప చెట్లు వల్ల దోమలకు అవాసంగా మారింది. ఇక అనేక చోట్ల నీళ్ల నిలిచి దోమల స్వైర విహారం చేస్తున్నాయి. జ్వరాలతో వద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

27, 28 తేదీల్లో విజయవాడలో మహాధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. సన్నాహక సమావేశం బైరాగిపట్టెడలోని ఎఐటియుసి కార్యాలయంలో సోమవారం జరిగింది. ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. న్యూస్‌క్లిక్ యాజమాన్యంపై పెట్టిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, భావప్రకటన స్వేచ్ఛను కాపాడాలని బైరాగిపట్టెడ సర్కిల్‌నందు నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు నాగ సుబ్బారెడ్డి, ఎఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాలుగు లేబర్ కోడ్ల రద్దును ఉపసంహరించుకోవాలని, ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైళ్ళు, విమానాలు, ఎల్ఐసిని ప్రైవేట్‌వారికి కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. మత విద్వేషాలు మనుకోకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పంటలన్నింటికీ ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి ఎంఎస్‌పి నిర్ణయించి చట్టబద్ధత చేయాలని, రైతులకు వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని మనుకోవాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, వలస కార్మికులకు సమగ్ర విధానాన్ని రూపొందించాలన్నారు. అటవీ హక్కుల

న్యూస్‌క్లిక్ ఎఫ్ఐఆర్ కాపీలు దగ్ధం

చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. జనార్ధన్, మునిశంకర్, హరీష్, చంద్రశేఖర్, వెంకటరత్నం, వెంకయ్య పాల్గొన్నారు.

రైతు సంఘం నిరసన

సూళ్లూరుపేట : ఢిల్లీలో రైతు సంఘం నాయకుల అరెస్టుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. అక్రమంగా రైతుల మీద పెట్టిన కేసులను ఖండిస్తూ నినాదాలు చేసి నకళ్ళను తగలపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్, లారీ వర్కర్స్ యూనియన్, లగేజ్ ఆటో వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలిపాయి. ఈ నిరసనలో సుంకర అల్లెయ్య, రమణయ్య, కె.లక్ష్మయ్య, సత్యం, సుబ్రమణ్యరెడ్డి, వేణు పాల్గొన్నారు.

తిరుమలలో కుండపోత వర్షం

వర్షం వల్ల భక్తులకు ఇక్కట్లు

నేడు రైతులకు రూ.73.95 కోట్లు లబ్ధి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

2023-24 సంవత్సరానికి గాను వై యస్ ఆర్ రైతు భరోసా - పియం కిసాన్ కింద వరుసగా ఐదో సంవత్సరం రెండవ విడత ఆర్థిక సాయం నగదు బదిలీ చేయు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా (పుట్టపర్తి) నుండి ప్రారంభించి బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తారని, అందులో తిరుపతి జిల్లాలోని 1,80,654 మంది భూ యజమానులకు, కౌలు,ఆర్ ఓ ఎఫ్ ఆర్ సాగు రైతులకు సుమారు రూ. 73.95 కోట్ల లబ్ధి జమ కానున్నదని కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం లోని రైతులందరికి సాగు ఖర్చు కింద పెట్టుబడి సహాయము అందించాలనే ఉద్దేశ్యముతో అర్హులైన ప్రతి రైతు కుటుంబానికీ సంవత్సరానికి రూ.13,500 చొప్పున 2019 నుండి వై.యస్. ఆర్. రైతు భరోసా పి.యం కిసాన్ పథకము కింద ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయుచున్న విషయం అందరికి విదితమే. జిల్లాస్థాయి కార్యక్రమం వడమలపేట మండలం ఎస్ ఆర్ టి ఫంక్షన్ హాల్ నందు నవంబర్7 తేదిన ఉదయం 10.30 గం.లకు . సి.ఎం ప్రసంగం వీక్షించే విధంగా ఏర్పాటు చేయడం జరిగినదనీ, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతు సోదరులు అందరు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న వి.నాగరాజు

శ్రమజీవులకు అండగా ఎర్రజెండ

ప్రజాశక్తి - ఓజిలి

శ్రమజీవులకు ఎల్లవేళలా అండగా నిలిచి, పేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.శ్రమజీవుల హక్కుల కోసం సిపిఎం ఉద్యమిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ మాచవరం గ్రామంలో భూ సమస్య ప్రధానంగా ఉందని, పేదలకు భూమిపై శాశ్వత హక్కు కల్పించే వరకు సిపిఎం పోరాడుతుందని తెలిపారు. పరిశ్రమ పేరుతో పేదల నుండి బలవంతంగా భూసేకరణ జరపడం సరైన విధానం కాదని హితవు చేశారు. రాష్ట్రంలో వైసివి, కేంద్రంలో బిజెపి కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని దుయ్యబట్టారు. ఓజిలి మండలంలో వందలాది ఎకరాలను భూస్వాములు అక్రమంగా ఆక్రమించుకుని ఆ భూములను అసైన్మెంట్ కమిటీకి పంపించి పట్టాలు పొందేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యలు గాలికి వదిలేసి టిడిపి, వైసిపిలు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం తగదని హితవు పలికారు. ప్రజా సమస్యల్ని రాజకీయ అజెండాగా మారుస్తూ నవంబర్ 15 విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి సభను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు చాపల వెంకటేశ్వర్లు , శివకవి ముకుంద, వెంకటగిరి సిపిఎం నేత వడ్డిపల్లి చెంగయ్యా ,చేజర్ల చంద్రకళ ,పద్మమ్మ, గురవయ్య ,పండయ్య పాల్గొన్నారు.

'క్రోమా'లో దీపావళి ఆఫర్లు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

టాటా ఎంటర్ ప్రైజ్ అయిన క్రోమా దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ పిఆర్ఓ తెలిపారు. క్రోమా స్టోర్‌లు, క్రోమా వెబ్‌సైట్ క్రోమా.కం అంతటా ఆఫర్లు లభిస్తాయి. స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, వాషింగ్ మెషీన్‌లు, ఏసిలు, రిఫ్రిజిరేటర్‌లు, స్మార్ట్‌ఫోన్‌లతో పాటు అనేక ఎలక్ట్రానిక్ వస్తువులు ప్రత్యేక ఆఫర్లు లభిస్తాయన్నారు. ఈ ఆఫర్లు నవంబర్ 15 తేదీ వరకు అందుబాటులో ఉంటాయని, వినియోగదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్రీ ఇన్వర్టర్ రిఫ్రిజిరేటర్ రూ. 22,990, కన్వర్టిబుల్ 256ఎల్ రిఫ్రిజిరేటర్ రూ. 28,990, ఇలాగ తక్కువైన ధరలకు అనేక రకాల ఎలక్ట్రికల్ వస్తువులు లభ్యమవుతాయని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వ్యాధులు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే 'స్పందన' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలిసి పాల్గొన్నారు. అన్ని డివిజన్లలో పరిశుభ్రత పాటించాలని, వర్షపునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందే ప్రదేశాల్లో, కాల్వల్లో దోమల మందులు చల్లించాలని, సాయంత్రం దోమల నివారణకు పొగ వేయాలని ఆదేశించారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్‌కు 20, స్పందనకు 23 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలు స్వీకరిస్తూ..

19న తిరుమలలో ఆర్జిత సేవలు రద్దు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 19వ తేదీ పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరగనుంది. నవంబరు 18న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలను టీటీడీ రద్దు చేసింది.

అంగన్వాడి టీచర్లకు జీతాలు పెంచాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అంగన్వాడి టీచర్లకు 17 వేలు జీతం ఇవ్వాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు సామాన్యుడి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ప్రభుత్వాలు పట్టించుకుని మధ్యాహ్న భోజన కార్మికులకు 7 వేలు, అంగన్వాడీ వర్కర్లకు 10 వేలు, అంగన్వాడీ టీచర్లకు 17 వేల రూపాయలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో దూరదష్టితో ఆలోచించి పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు తీసుకొని వచ్చిందని, కానీ నేడు ఆ హక్కుగా వచ్చిన పెన్షన్ విధానంలో మార్పులు తీసుకువచ్చి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఇబ్బందుల పాలు చేయడం సరికాదన్నారు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. నేడు రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, పండించిన పంటలు చేతికి రాక కుటుంబాలతో సహా సమీప పట్టణాలకు వలసలు వెళ్లి దినసరి కూలీ బతుకులు చేసుకోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. కరువు మండలాలను గుర్తించి ఆయా మండలాల్లోని రైతులకు కరువు భతిని ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ ఫండింగ్ విషయంలో చాప కింద నీరుల నిధులను తెప్పించుకుంటుందని, ఎస్బిఐ కు వచ్చిన 14 వేల కోట్ల రూపాయల నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, భాస్కర్, నాగరాజ్, పటేల్, సమూరి భాష, సావిత్రమ్మ, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పార్వేటి మండపం సందర్శిస్తాం : బిజెపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

పురావస్తు శాఖ అనుమతి లేకుండా తిరుమల పార్వేటి మండపంలో టీటీడీ ఈవో పునరుద్ధరణ పేరుతో పార్వేటి మండపం భౌతిక స్వరూపాన్ని మార్చారని బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో చారిత్రక కట్టడాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో పురావస్తు శాఖ పనిచేస్తుందని, ఏదేని చారిత్రక కట్టడాల విషయంలో నిర్మాణాలు చేసుకోవాలన్నా పురావస్తు శాఖ అనుమతి తప్పనిసరి అని, కానీ తిరుమలలో పార్వేటి మండపం పునరుద్ధరణ పురావస్తు శాఖ అనుమతితో జరగలేదని అన్నారు. పార్వేటి మండపం పునరుద్ధరణ పనుల విషయంలో లోటుపాట్లపై చర్చకు రమ్మని ఈవో ఆహ్వానం మేరకు తిరుమలలోని పార్వేటి మండపాన్ని సందర్శిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిరావు, వరప్రసాద్, శరత్, రవి, నవీన్ పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీతో పారిశుద్ధ్య నిర్వహణ

టీటీడీ జెఈవో సదా భార్గవి

ప్రజాశక్తి - తిరుమల

ప్రపంచ ప్రఖ్యాత ధార్మిక క్షేత్రమైన తిరుమలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారని, ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని టీటీడీ జెఈవో సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం శుద్ధ తిరుమల - సుందర తిరుమల కార్యక్రమంపై ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఈవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తిరుమలలో నిరంతరాయంగా శుద్ధ తిరుమల - సుందర తిరుమల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. తిరుమలతోపాటు తిరుపతిలోని టీటీడీ సంస్థల వద్ద మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ ఎలా చేపట్టాలనే విషయంపై నిపుణుల సూచనలు స్వీకరించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిపుణులను ఆహ్వానించినట్టు చెప్పారు. టీటీడీ ఆరోగ్య విభాగం అధికారులు, సిబ్బంది ఈ వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జొన్నలగడ్డ రామమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారు డా. జయప్రకాష్ సాయి, గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ అదనపు మున్సిపల్ కమిషనర్ డా. వి.సన్యాసిరావు, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన జెఎస్ఆర్.అన్నమయ్య, సింగపూర్‌లోని ప్లానెట్‌వైజ్ సంస్థ వ్యవస్థాపకులు కె.అనిల్‌కుమార్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ పి.రవి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్వేత భవనంలో మెరుగ్గా పారిశుద్ధ్య విధులు నిర్వహించిన 12 మంది కార్మికులను జెఈవో సన్మానించి బహుమతులు అందజేశారు. అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్యం నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా సలహాలు సూచనలు స్వీకరిస్తూ....పారిశుధ్య కార్మికురాలికి సత్కారం

తూతూమంత్రంగా మండల సమావేశం

- గంటలో ముగింపు- సమస్యలపై స్పందించని ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సమావేశం తూతూ మంత్రంగా గంటలోపే ముగిసింది. సమస్యలపై స్పందించాల్సిన ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించారు. ఒకరిద్దరు మాత్రమే సమస్యలపై స్పందించారు. కంచనపుత్తూరు సర్పంచ్, భవనీశంకరపురం, కలివెట్టు పంచాయతీల సర్పంచ్ జగన్నాథ కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. మండల వ్యవసాయాధికారి భారతి మాట్లాడుతూ మండలంలో 5,500 మందికి రైతు భరోసా మంగళవారం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేశారన్నారు. ఇందులో కౌలు రైతులకు కూడా ఉన్నారని, పంటలను ఈ క్రాప్ చేసుకుంటేనే ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రభుత్వం పరిహారం అందించనుందన్నారు. ఎంపీడీఓ నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షా కాలం కనుక పల్లెల్లో విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, సర్పంచులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహశీల్దారు చంద్రబాలనాయుడు మాట్లాడుతూ మండలంలో భూ రీసర్వే ప్రారంభమైయిందని ప్రజా ప్రతినిధులు దగ్గరుండి రైతులను సర్వేకు సహకరించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, ఏఎంసి చైర్మన్ సంధ్య, సింగిల్ విండో చైర్మన్ హరినాథరెడ్డి, ఏవో త్రివిక్రమవ్య పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విద్యార్థి సంఘ నాయకుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఈ నెల 8వ తేదీ నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు నాయకులు తిరుపతిలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, ఎస్ఎఫ్ఐ మాధవ్, ఏఐవైఎఫ్ రామ కృష్ణ, పిడిఎస్‌యు శివ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆత్మగౌరవాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యార్థి, యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకుండా కార్మికులు ఆత్మగౌరవ పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలకు పిలుపునిచ్చామన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల చైతన్యం కల్పించి ఐక్యం చేస్తామన్నారు. కరువుకు నిలయమైన రాయలసీమ ప్రాంతం కడపలో విభజన హామీలు అమలు చేయాలని రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలే ఎక్కువ అయ్యాయన్నారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8వ తేదీ న రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, మేధావులు, ప్రజలు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి, అక్బర్, శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, సుందర్ రాజు, ఓం రాజ్, హరి కృష్ణ, ఏఐవైఎఫ్ యువ, గిరి, రంజిత్, యువ, గిరి, శ్రీను, ఏఐవైఎఫ్ శ్రీను, పిడిఎస్‌యు నాయకులు మహేష్ పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించండి..

మున్సిపల్ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే

న్యూ బాలాజీ నగర్ వాసుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరులోని న్యూ బాలాజీ నగర్‌లో తాగునీటి సరఫరా ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద రావు కోరారు. గతంలో తమకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని న్యూ బాలాజీ నగర్ ప్రాంత వాసులు ప్రజాప్రతినిధులను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పట్టణంలోని న్యూ బాలాజీ నగర్‌ను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. న్యూ బాలాజీ నగర్ ప్రాంతం పోటు పాలెం పంచాయతీ పరిధిలోకి కావడంతో మున్సిపల్ శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై చర్యలు తీసుకోలేదని అయితే ప్రస్తుతం పోటు పాలెం పంచాయతీ గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గూడూరులో విలీనం అయ్యిందని ఈ ప్రాంతంలో తాగునీటి వసతి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

అవినీతి అధికారుల భరతం పడతాం: టిడిపి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: టిడిపి అధికారంలోకి రాగానే అవినీతి అధికారుల భరతం పడతామని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నారా లోకేష్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి నియోజ వర్గంలో టిడిపి కార్యకర్తలపై అధికార పార్టీ సాగిస్తున్న హింసాకాండ, వారికి సహక రిస్తున్న పోలీసుల వ్యవహార తీరుపై లోకేష్, సుధీర్ సుమారు గంటపాటు సమా లోచనలు చేశారు. అధికారంలోకి రాగానే ఆ అవినీతి అధికారుల భరతం పడతామంటూ లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ తోపాటు రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలపై వైసిపి దాడి అన్యాయం: టిడిపి

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలపై జరుగుతున్న దాడులు అన్యాయమని, తీవ్రంగా ఖండిస్తున్నట్టు సత్యవేడు నియోజక వర్గం టీడీపీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు అరుల్ ప్రకాష్, తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రవి తెలిపారు. పిచ్చాటూరు మండల టిడిపి కార్యాలయంలో మాజీ ఎఎంసి చైర్మన్, మండల టిడిపి క్లస్టర్ ది ఇలంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగానికి వైసిపి నేతలు తూట్లు పొడుస్తున్నారని ప్రతి ప్రాంతంలోనూ బడుగు బలహీనవర్గాల ప్రజలపై నిరంతరం వైసిపి నేతలు దాడులు చేస్తున్నారని దీనిపై పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకు తున్నారన్నారు. వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లాలో ఎస్సీ ఉప ముఖ్యమంత్రి ఉన్న గ్రామంలో దళితులపై జరుగుతున్న దాడులపై ఉప ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో టిడిపి తిరుపతి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కార్యదర్శి రవీంద్ర నాయుడు, సీనియర్ నాయకులు ప్రకాష్ నాయుడు, సర్పంచ్ సతీష్, గోపాల్, చిన్నా శ్రీనివాసులు, గజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రతి విద్యార్థి చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి రబ్బీ బాల్ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు ఎంపిక క్రీడా పోటీ లను లాంఛనంగా ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని దీనికి కావాల్సిన పూర్తి సహకారం ప్రభుత్వంచే విద్యార్థులకు, క్రీడాకారులకు అందుతుందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బుచ్చినాయుడు కండ్రిగలో జరుగుతున్న క్రీడా పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు స్పోర్ట్స్ టి షర్ట్స్ యూనిఫామ్ అందించిన దాత వరదయ్యపాలెం మండలం అంబూరు గ్రామానికి చెందిన ఎన్నారై నందకిషోర్‌ను సన్మానించి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రధాన కార్యదర్శులు గోపాల్ రెడ్డి, గురునాథం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, పీఈటీలు కిషోర్ మస్తాన్, హరిబాబు, పార్లపల్లి ఎంపీటీసీ బండి మునికృష్ణారెడ్డి, కొత్తపాలెం సర్పంచి హరిప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంత రం బుచ్చినాయుడు కండ్రిగలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన చంగమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే నష్టపరిహారం చెక్కును అందించారు.

శివానిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

యోగా ప్రదర్శన

బుచ్చినాయుడు కండ్రిగ జడ్‌పి పాఠశాలలో సోమవారం నిర్వహించిన క్రీడా పోటీలో శ్రీకాళహస్తి కి చెందిన పదవ తరగతి విద్యార్థిని శివాని యోగా ప్రదర్శన ఆకట్టుకుంది. శివాని ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం చే క్రీడా విభాగం లో ఉత్తమ యోగ ప్రదర్శన అవార్డు ను అందుకుంది. శివానిని ఎమ్మెల్యే ఆదిమూలం ఘనంగా సన్మానించారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఈశ్వరయ్య హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన సంచారం ఉన్నచోట ప్రైవేట్ ప్రదేశాలలో, పాఠశాల చుట్టుపక్కల దేవాలయాల సమీపంలో పంట పొలాల వద్ద మద్యం తాగి గాజు సీసాలు పగలగొడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు. అతిగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపి ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించినా, అవినీతి అక్రమాలకు పాల్పడి నాటు సారా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ స్టేడియంలో టపాసుల దుకాణాలకు అనుమతి వద్దు..

ఆర్డీవోకు వాకర్స్ అసోసియేషన్ వినతి

ఆర్‌డివో కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న వాకర్స్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో టపాసుల దుకాణా ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వద్దని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్‌డివో కిరణ్‌కుమార్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. గతంలో టపాసుల దుకాణాలకు అనుమతి ఇవ్వడం వల్ల స్టేడియం అంతా గుంతల మయంగా తయారైందని, చెత్తా చెదారంతో నిండిపోయి స్టేడియం మొత్తం ఛిద్రంగా తయారైందన్నారు. రెండు సంవత్సరాల క్రితం అనుమతి ఇచ్చినప్పుడు స్టేడియాన్ని గుంతల మయం చేశారన్నారు. దీంతో క్రీడాకారులకు పట్టణ ప్రజలకు, వాకర్స్‌కు చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. దీన్ని పరిగణలోకి తీసుకొని వాకర్స్‌కు, క్రీడాకారులకు ఆటంకం కలగకుండా స్టేడియంలో టపాసుల దుకాణాలకు అనుమతి ఇవ్వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, శీను , చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దొంగ ఓట్లు పరిశీలించి తొలగించండి..

తహశీల్దారుకు టిడిపి నాయకుల వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం తడుకు పంచాయతీలో 34 వ బూత్‌లో ఫామ్ −6 ద్వారా బయటి ప్రాంతానికి చెందిన వారు కొందరు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, ఇవి పూర్తిగా దొంగ ఓట్లు పరిశీలించి వీటిని తొలగించాలని తహశీల్దారుకు టిడిపి రూరల్ అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి బాలాజీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువగులూరు గ్రామంలో వారికి ఎటువంటి ఇల్లు కానీ, భూమి కానీ లేదని, ఆధార్ కార్డు ఏది లేదని, అలా ఉంటే ఓట్లు ఎలా వస్తాయని వీటిని వెంటనే పరిశీలించి తొలగించాలని కోరారు. చనిపోయిన వారి ఓట్లు కూడా ఓటర్ లిస్టులో ఉన్నాయని వాటిని పరిశీలించి దొంగ ఓట్లను తొలగించాలని, బిఎల్ఓ లతో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బిఎల్ ఏ మోహన్ బాబు, యూనిట్ ఇన్‌చార్జి ఆదిమందడి, మాజీ ఎంపీటీసీ ధనపాల్, ఐటిడిపి ఈశ్వర్, ఉమా శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

వీధిలైట్లు వేయలేని దుస్థితి..జగనన్న పరిస్థితి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నాలుగేళ్లు గడిచిపోతున్నా గ్రామాల్లో, పట్టణాల్లో కనీసం వీధి లైట్లు కూడా వేయలేని దుస్థితిలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి వినుత కోటా విమర్శించారు. ఇంటింటికి జనసేనలో భాగంగా వినుత సోమవారం పట్టణంలోని కైలాసగిరి కాలనీ లో పర్యటించారు. కాలనీలో కనీసం స్ట్రీట్ లైట్లు కూడా వెయ్యలేని దుర్భర పరిస్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిపోయిందంటూ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీపరుడు, ముందు చూపున్న వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనిస్తుందని సూచించారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన− టిడిపి ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు సాయం చేయాలని కోరారు. తోట గణేష్, దండి రాఘవయ్య, శివకుమార్, చిరంజీవి, చంద్ర శేఖర్, లక్ష్మి , శారద పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -కోట : ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్లి చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని ఎండిఓ సమీపంలో ఉన్న కాన్ఫరెన్స్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో మారెళ్ళ.భవాని ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి.అంజమ్మ,జెడ్పిటిసి దాసరి.కోటయ్య, తహసీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవాని, ఎంపిటిసి లు షేక్. మొబీన్ బషా,షేక్. షంశుద్దీన్,దారా సురేష్,మండల ఉపాధ్యక్షులు ఉప్పల. శేషయ్య గౌడ్,వేమారెడ్డి సౌజన్య రెడ్డి,ఎమ్ ఈ ఓ మస్తానయ్య,అన్నీ శాఖాధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తిరునాలకు రండి - ఎమ్మెల్యేకు ఆహ్వానం

ప్రజాశక్తి -ఏర్పేడు : మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామ దేవత ఎల్లమ్మ ఆలయం వద్ద పొంగళ్లకు రావాలని సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మండల వైసిపి ఇంచార్జి గున్నేరి కిషోర్ రెడ్డిని సన్మానించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు కు చెందిన పిల్లపాలెం వాసుదేవులు, కందాటి గోపి, గాలి గురవయ్య, ఘట్టం బాలాజీ, గాలి వెంకటేష్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమిస్తాం..

విద్యాసంస్థల బంద్ పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం, సిపిఐ నాయకుల పిలుపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని, యువజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యాసంస్థలకు బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం పుత్తూరు పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ లో విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్, సిపిఐ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి మహేష్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేసి ఆదానికి అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం కార్మికుల,ప్రజా సంఘాలు చేపట్టిన ఆందోళన నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపునిచ్చామని తెలిపారు. సిపిఎం, సిపిఐలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అత్యంత వెనకబడిన రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని హామీ ఇచ్చి నాలుగు సార్లు శంకుస్థాపన చేసినా ఆచరణలో అమలు కావడం లేదని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు అయితే రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగులకు ఎంతో ఉపయోగం వుంటుందన్నారు. మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన హామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు వెనుకబడిన రాయలసీమ, జిల్లాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించక పోవడం, ఆంధ్రప్రదేశ్ ప్రజలను బిజెపి మోసం చేస్తోందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పోరాటానికి విద్యార్థి యువకులు సిద్ధం కావాలని, అన్ని విధాలుగా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు విభజన హామీలు ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్‌పరం అవుతున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పుత్తూరు పట్టణ అధ్యక్షులు సాయికిరణ్, కార్యదర్శి సాయి తేజ ఉపాధ్యక్షులు నాగరాజు, మనోజ, ఎస్ఎఫ్ఐ నాయకులు హరి, దేవేంద్ర, నాయకులు సెల్వరాజ్‌ఆచారి, సుబ్రహ్మణ్యం, పుల్లయ్య పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

సీఎంను కలిసిన తహశీల్దారు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలంలో తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న గౌరీ శంకర్ రావు ఇటీవలే డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా ఆయన సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని గౌరవ పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి కల్పించిన సందర్భంగా సీఎం జగన్ కు జ్ఞాపికను అందజేసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగోన్నతి పొందిన మీరు ప్రజల కోసం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందజేయడంలో ప్రత్యేక చొరవ చూపాలని చూసించినట్లు తహశీల్దారు గౌరీ శంకర్ తెలిపారు.

సీఎంను కలిసిన తహశీల్దారు గౌరీశంకరరావు

ఆధునిక ప్రపంచంలో వాణిజ్య శాస్త్రానికి అనేక అవకాశాలు

వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు రవి వర్మ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆధునిక ప్రపంచంలో ఉత్పత్తి, సేవా రంగాలలో, వ్యాపార అభివృద్ధిలో వాణిజ్య శాస్త్ర విద్యార్థిని విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయని ప్రముఖ వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఎస్ రవి వర్మ తెలిపారు. సోమవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ కౌన్సెలింగ్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ రవి వర్మ మాట్లాడుతూ ఫైనాన్స్, అకౌంటింగ్, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్స్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ వంటి విభిన్న రంగాలలో ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. కెరీర్ కౌన్సెలింగ్ సమన్వయ కర్త డాక్టర్ జి తిరుమలయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వారి బలాలను, బలహీనతలను గుర్తించి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి వాసవి, డా ఎ ఓ కె. శ్రీనివాసులు, బి. లక్ష్మీజా, ఎస్ జ్యోతి, పి నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంతా కబ్జాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులే అధికం

-బొజ్జల రిషితారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో శ్రీకాళహస్తి నియోజవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమనీ, అంతా భూకబ్జాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులేనని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విమర్శించారు. 'బాబుతో నేను'... 'ఇంటింటికీ మీ బొజ్జల'లో భాగంగా సోమవారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 27వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తాము పడుతున్న బాధలు గురించి ప్రజలు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ తమ మామ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి మొత్తం తమ మామ హయాంలోనిదే అని ఆమె చెప్పారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలకు ఏనాడూ విఘాతం కలగలేదన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తిలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కనీస హక్కుల కోసం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై పోలీసులు తప్పుడు కేసులు బనాయిస్తున్నారని రిషితారెడ్డి వాపోయారు. ఇందులో భాగంగానే తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో పాటు పలువురు టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిం చారని ఆమె చెప్పారు.టిడిపి అధినేత నారా చంద్రబాబుపై కూడా జగన్ సర్కారు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు. ప్రజలు ఇది గమనించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు అండగా నిలవాలని రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, అనిత, సుధాకర్, బుజ్జమ్మ, రేణుక పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా సంకల్పయాత్ర సంబరాలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి ఆరు ఏళ్లు పూర్తయిన సందర్భం గా పిచ్చాటూరు మండల వైసిపి అధ్యక్షులు కే చలపతి రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలు సంబరాలు జరుపు కున్నారు. సోమవారం వైఎస్ఆర్ విగ్రహా న్ని పూలమాలతో అలంకరిం చారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అక్కడ నుండి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ రాజు, సుబ్రమణ్యం రెడ్డి, తప్పయ్య , మోహన్, పాల పద్మనాభం కిరణ్ కుమార్,బాబు రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

గూడూరు టౌన్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి ఆరు సంవత్సరాలు అయిన సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో వైసిపి నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. గూడూరు పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు , వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వైసిపి నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైసిపి నాయకులు రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మీరా రెడ్డి , ముప్పాళ్ల చంద్ర మోహన్ రెడ్డి , కొట్టు గోవర్ధన్ , మనుబోలు కృష్ణయ్య , గఫూర్ పాల్గొన్నారు.

రక్త దాన శిబిరం విజయవంతం

ప్రజాశక్తి -చిట్టమూరు: మండల పరిధిలోని మల్లారం గ్రామంలో సాయి సేవా సమితి , మల్లాం ఆధ్వర్యంలో ఈ నెల 5 వతేదీ నిర్వహించిన 26 వ రక్త దాన శిబిరం విజయ వంతమైంది. నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ వారికి రక్తాన్ని అందించారు. గత 15 సంవత్సరాలుగా రక్త దాతలు సేవా దృక్పథంతో రక్త దానం చేస్తున్న రక్త దాతలను సాయి సేవా సమితి అధ్యక్షులు దర్శి వెంకట రమణయ్య అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో 35 మంది రక్తదానం చేయడం చాలా ఆనందకరమని రక్తదానమే ప్రాణదానమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటరమణా రెడ్డి, రామ మోహన్, శ్రీనివాసులు, సురేష్, యుగంధర్ రెడ్డి, రఘుపతి, సాయి, గోపి పాల్గొన్నారు.

మల్లిమడుగు బాలాజీ రిజర్వాయర్ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి- రేణిగుంట: మల్లిమడుగు బాలాజీ రిజర్వాయర్ పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర బిసి విద్యార్థి సంఘర్షణ సంఘం అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో పూల వెంకటాద్రి యాదవ్ వినతి పత్రాన్ని సమర్పించారు. తక్షణమే పనులు ప్రారంభించి తిరుపతి తిరుమలకు తాగునీటి సమస్య లేకుండా చేయాలని జిల్లా పాలన అధికారికి వినతి పత్రం సమర్పించామన్నారు.

పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని అరికడదాం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : పలు ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్న పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని అరికడదామని వైద్య ఆరోగ్యశాఖ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. నవంబరు 6న సోమవారం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా దొరవారి సత్రం పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పి హెచ్ ఎన్ పద్మావతి, హెచ్ ఎస్ గోపి కిరణ్, వైద్య సిబ్బంది ఎంఎల్ హెచ్ పి, మౌనిక, పావని, ఏఎన్ఎమ్స్ డోరతి, శ్రావణి పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రతి ఒక్కరికీ ఆయుర్వేదంపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో 8వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్వీ ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి నగర పరిధిలోని శ్రీ కోదండరామస్వామి ఆంగ్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ఆయుర్వేద వైద్యం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచానికి దిక్సూచిగా ఆయుర్వేదం నిలిచిందని, ఆయుర్వేదంలో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి వైద్య సేవలు ఉన్నాయని అన్నారు. ఆయుర్వేదం గొప్పతనాన్ని నేడు ప్రపంచం అధ్యయనం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి, రమేష్ బాబు, నారపరెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతిలో ఈనెల మూడవ తేదీ నుండి ఐదో తేదీ వరకు జరిగిన అంతర కళాశాల గేమ్స్ పోటీలలో బాస్కెట్ బాల్ విభాగం లో శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలలో శ్రీ వేంకటేశ్వర మెడికల్ కళాశాల, ఐసర్, విద్యానికేతన్, స్విమ్స్, శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల తిరుపతి, ఐఐటి తిరుపతి జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ డాక్టర్ రవి కాంత్ రెడ్డి, టీచింగ్ అసిస్టెంట్ రాజేశ్వరిని, విజేతగా నిలిచిన కళాశాల విద్యార్థి బృందాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి అభినందించారు.

ముగిసిన కేశవరెడ్డి విద్యాసంస్థల సెంట్రల్ లీగ్ ప్రీమియం

ప్రజాశక్తి- రేణిగుంట: కేశవరెడ్డి విద్యాసంస్థల సెంట్రల్ ప్రీమియం లీగ్ క్రీడా పోటీలు రెండు రాష్ట్రాల విద్యార్థులకు, కేశవరెడ్డి ఈ ఎం స్కూల్ మామండూరు పాఠశాల వేదికగా మారింది. నవంబర్ 4, 5, 6 ,తేదీలలో ఈ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఈ పోటీలలో దాదాపు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో " సీనియర్ కబడ్డీ విభాగంలో పాణ్యం విద్యార్థులు సీనియర్ కోకో విభాగంలో పాణ్యం బాలాజీ కాంప్లెక్స్ నంద్యాల నంద్యాల విద్యార్థులు. వాలీబాల్ సీనియర్ వాలీబాల్ అప్పనపల్లి అథ్లెటిక్స్ విభాగంలో ఎన్ మురళీమోహన్ రెడ్డి 100 మీటర్ల 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథముడిగా నిలిచాడు. దీనికి "అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ చిత్తూరు జోన్ కైవశం చేసుకుంది. 'వ్యక్తిగత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ విభాగంలో మామండూరు విద్యార్థి ప్రథముడిగా నిలిచాడు. ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ శ్రీ కేశవ రెడ్డి మాట్లాడుతూ కేశవరెడ్డి విద్యా సంస్థలలో విశాలమైన క్రీడామైదానాలు కలిగి అనునిత్యం ప్రతిభా పాటవాలు కలిగిన ఫిజికల్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో క్రీడల్లో మెలకువలు నేర్పిస్తూ ఉండటమే దీనికి నిదర్శనం.విద్యార్థి సర్వంగిని వికాసానికి ఆటలు ఎంతగానో దోహద పడతాయని, మానసిక వికాసానికి ఆటలు ఆడటం చాలా అవసరం అని తెలిపారు.

మెటీరియల్ సైన్స్‌కు ఎంతో ప్రాముఖ్యం

- ఐసర్ డైరెక్టర్ ఆచార్య శాంతను భట్టాచార్య

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆధునిక కాలంలో మెటీరియల్ సైన్స్ కి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఐసర్ డైరెక్టర్ ఆచార్య శాంతను భట్టాచార్య పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భౌతికశాస్త్ర విభాగం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, విజయవాడసంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఎస్వీయూ సెనేట్ హాల్లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కంప్యూటర్ యుగంలో భౌతిక శాస్త్రంలో మెటీరియల్ సైన్స్ కి విశిష్ట ప్రాముఖ్యత ఉంవిద్యార్థులు పరిశోధకులు మెటీరియల్ సైన్స్ లో విభిన్న విభాగాలలో విభిన్న వస్తువులలో పదార్థాలలో నూతన ఆవిష్కరణ తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు మెటీరియల్ సైన్స్ వైపు ఆసక్తి కలిగే విధంగా అధ్యాపకులు ప్రోత్సహించాలని, ఎస్వీయూ విసి ఆచార్య కె. రాజారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న రంగాలలో మెటీరియల్ సైన్స్ పరిజ్ఞానాన్ని నవీకరించరించడానికి ఇటువంటి అంతర్జాతీయ సదస్సులు ముఖ్య వేదికగా ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. విద్యార్థులు, పరిశోధకులు ఇటువంటి అంతర్జాతీయ వేదికలలో తమ వినూత్న పరిశోధనలను ప్రదర్శించడం ద్వారా వారి శక్తిసామర్థ్యాలు నిరూపించుకోవచ్చున్నారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్ మాట్లా డుతూ దైవందిన జీవితంలో ఎమర్జింగ్ మెటీరియల్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కేటి రామకృష్ణారెడ్డి, విభాగాధిపతి ఆచార్య ఆర్పి. విజయలక్ష్మి, సదస్సు కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాద్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. వెంకట రమణారెడ్డి, డాక్టర్ రాణి రుద్రమదేవి, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



In The Court of The Additional Senior Civil Judge: Tirupati

E.A.No.266/2022, O.E.P.NO.153/2018

O.S.No. 614/2006

Dubisetty Venkatakrishna ...Petitioner/D.Hr.

V/s

K.Anand, (Died) & 3 Others ..Respondents/ Proposed J.Drs. No.2 to 4

Notice to Respondent No.4/ Proposed J.Dr.No.4

R4) K.Praveen, S/o Late K.Anand, D.No.19-3-1/A2/C17, Postal Colony, Renigunta Road, Tirupati, Chittoor Dist.,

The said E.A. was filed by the Petitioner/D.Hr. to Implead Respondents/ Proposed J.Drs.No.2 to 4 in the present E.P. who being the legal heirs of deceased 1st J.Dr. The present E.P. was filed against deceased 1st J.Dr. to deliver the E.P. Schedule property. The above case stands posted to 04.12.2023 for your appearance either in person or through advocate to raise objections if any, else the matter will be decided exparte.

P.HEMACHANDRA REDDY

Advocate, Tirupati.